క్లుప్తంగా

ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

చందుర్తి: తమకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాన్ని రూ.24 వేలకు పెంచాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబుకు స్థానిక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలో తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు కృషిచేయాలన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, వాటికి అనుగుణంగా తమ వేతనాలను పెంచి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు నేదూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కులు పంపిణీ

వేములవాడ: నియోజకవర్గంలోని రుద్రంగికి చెందిన అంబటి ధనరాజు, గుగులోతు లక్ష్మీకి రూ.4 లక్షల ప్రమాద బీమా చెక్కులను ఎమ్మెల్యే రమేశ్‌బాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు భరోసా నిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 23 మందికి రూ.46 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప, జెడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి



సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ తెలిపారు. కరోనా మృతిచెందిన మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కుంట రవీందర్‌రెడ్డి-రాధ జ్ఞాపకార్థం వారి కుమార్తె మౌనిక, అల్లుడు సహోదర్‌రెడ్డి 20 మందికి సైకిళ్లు, బ్యాగులు, క్రీడాదుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరిలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సైకిళ్లు, బ్యాగులు, క్రీడాదుస్తులు విద్యార్థులకు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంజీవ్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీడీవో మీర్జా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి పాల్గొన్నారు.

సిరిసిల్ల-కరీంనగర్ డీలక్స్ బస్ సర్వీస్ ప్రారంభం



బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ కళ

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల-కరీంనగర్ డీలక్స్ బస్ సర్వీస్‌లను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. పెరుగుతున్న అవసరాలకు, ప్రజల సౌకర్యార్థం సిరిసిల్ల బస్ డిపో నుంచి నూతనంగా రెండు డీలక్స్ బస్‌లను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. బస్ డిపో మేనేజర్ మనోహర్, మున్సిపల్ కౌన్సిలర్ జాగీరు శైలు, నేరేళ్ల శ్రీకాంత్‌గౌడ్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సభ

- ఫోర్‌లేన్ రోడ్డు పనులతో ఇబ్బంది
- చేసిన పనులకు బిల్లులు రావడం లేదని సభ్యుల ఆవేదన
- విలేజీ శానిటేషన్ ఫండ్‌పై ప్రశ్నించిన సభ్యులు



మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

బోయినపల్లి: మండలంలో సమస్యలపై సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం మండల పరిషత్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

➡ వెంకట్రావుపల్లి గ్రామం మీదుగా జరుగుతున్న ఫోర్‌లేన్ రోడ్డు పనులతో గ్రామంలో ప్రజలకు రక్షిత మంచి నీరు అందించే పైపులైన్లు, మిషన్ భగీరథ నీటి పథకం పైపులైన్లు ఉన్నాయని, రోడ్డు విస్తరిస్తే అవి రోడ్డు కింద పోతాయని, ఏదైనా సమయంలో నీటి సరఫరా ఆగిపోతే ఎలా మరమ్మతులు చేయాలని వెంకట్రావుపల్లి సర్పంచ్ బూర్గుల నందయ్య ప్రశ్నించారు. సభకు ఆర్‌అండ్‌బీ, అధికారులు రాకపోవడంతో ఈ సమస్య ఎవరికి చెప్పాలని నిలదీశారు. తమ సమస్య పరిష్కారం అయ్యేవరకు గేట్‌వాల్వ్స్ మార్చేది లేదని, రోడ్డు పనులు సాగనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అలాగే కొత్త రేషన్‌కార్డులు రాకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారని, క్రీడాప్రాంగణం బిల్లులు రావడం లేదని ఆవేదన చేశారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎంపీడీవో తెలిపారు.

➡ తడగొండ గ్రామంలో ఈజీఎస్ కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనులను గ్రామపంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందితో చేయించవచ్చా అని తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు ఈజీఎస్ ఏపీవో సబిత సమాధానమిస్తూ ఉపాధిహామీ కూలీలే ఆ పనులు చేయాలని, జీపీ సిబ్బంది చేస్తే వారికి పేమెంట్ ఇవ్వడం కుదరదని బదులిచ్చారు.

➡ మండలంలో పదో తరగతిలో 10 జీపీఏ రాకపోవడంతో బాసరలో విద్యార్థులకు సీట్లు రాలేదని పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అన్నారు. మల్లాపూర్ 3, మాన్వాడ హైస్కూల్‌లో 2 ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్నాయని భర్తీ చేయరా అని ఎంపీటీసీ గీత, ఎంఈవోను ప్రశ్నించారు. కొత్తగా పోస్టులు లేవని, రెండు స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని, రెండు స్కూళ్ల ఉపాధ్యాయులు సమన్వయంతో కలిపి రెండు హైస్కూల్స్ నడపాలని చెప్పినట్లు ఎంఈవో శ్రీనివాసదీక్షిత్ తెలిపారు.

➡ మండలంలో 11 కొత్త గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు కాగా 2 చోట్ల పనులు ప్రారంభించారని ఇంకా 9 చోట్ల పనులు మొదలు కాలేదని పీఆర్ ఏఈ పవనకుమారి తన ప్రగతి నివేదికలో తెలిపారు.

➡ గ్రామంలో ఖాళీగా అంగన్‌వాడీ పోస్టులు భర్తీ చేయాలని రామన్నపేట సర్పంచ్ కన్నం మధు అన్నారు. మాన్వాడలో శిథిలమైన భవనంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పాఠశాలకు మార్చాలని ఎంపీటీసీ ఐరెడ్డి గీత కోరగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈవో శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి తెలిపారు.

➡ వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలకు సరఫరా చేసేందుకు ఏఎన్‌ఎంలకు వచ్చే విలేజీ శానిటేషన్ ఫండ్ ఏమి చేస్తున్నారని ఎంపీపీ వేణుగోపాల్, స్తంభంపల్లి ఎంపీటీసీ ఉపేందర్ వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. సంవత్సరం నుంచి నిధులు రావడం లేదని విలాసాగర్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తెలిపారు.

➡ వర్షాలు కురవడంలో ఆలస్యం కావడంతో మండలంలో వానాకాలం సాగులో వరి నార్లు పోయడం ఇంకా పూర్తి కాలేదని, పత్తి 4,586 ఎకరాల్లో రైతులు వేశారని, రైతుబీమా నమోదు చేయడం జరుగుతుందని ఎంఈవో ప్రణిత తన ప్రగతి నివేదికలో తెలిపారు.

➡ వెంకట్రావుపల్లిలో ఫోర్‌లేన్ రోడ్డు పనులు జరగడంతో నర్సింగాపూర్, వెంకట్రావుపల్లి, మాన్వాడ, మల్లాపూర్, కొత్తపేట గ్రామాల్లో పైపులైన్లు రిపేరు చేయాల్సి ఉందని, మరో పది రోజుల్లో పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీళ్ల ఇవ్వనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్రవంతి, వాటర్ గ్రిడ్ ఏఈ తెలిపారు.

పరస్పర సహకారంతో అభివృద్ధి

ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సహకారంతో కలిసి పనిచేస్తే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో ఉండాలన్నారు. మండలంలో వైద్య సిబ్బంది ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా తనకు పలు విషయాలపై సమాచారం ఇవ్వకపోవడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, వైస్‌ఎంపీపీ కొనుకటి నాగయ్య, ఎంపీడీవో నల్లా రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ దివ్యజ్యోతి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బో'నమో పోచమ్మ'



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలోని రెండవ కల్యాణకట్టకు చెందిన నాయీ బ్రాహ్మణులు శుక్రవారం బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెద్దపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కల్యాణం తిరుపతి, కోశాధికారి వెలిచాల తిరుపతి, సహాయ కార్యదర్శులు గడ్డం తిరుపతి, గడ్డం నరేశ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌తోనే అన్ని రంగాల్లో అభివృద్ధి'



మాట్లాడుతున్న గూడూరి ప్రవీణ్

సిరిసిల్లఅర్బన్: బీఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ పవర్‌లూమ్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి 23, 36 వార్డులలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అధ్యక్షతన బీఆర్‌ఎస్ బూత్ కమిటీ నియామకాలను చేపట్టారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు రాపెల్లి అరుణ, కల్లూరి రాజు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

గంభీరావుపేట: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కొత్తపల్లి సింగిల్‌విండో చైర్మన్ భూపతి సురేందర్ అన్నారు. మండలంలోని కోళ్లమద్దిలో శుక్రవారం పార్టీ బూత్ కమిటీ సమావేశం జరిగింది. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సెస్ మండల డైరెక్టర్ నారాయణరావు, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పోడు పట్టాలు

- పేదల భూములు కబ్జా చేస్తున్న బీఆర్‌ఎస్
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు పోడుపట్టాలను ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దేవునిగుట్టతండాలో, వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లిలో పార్టీ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. గిరిజనులు అనేక మంది కేకే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, అగ్రహారం, హరిదాస్‌నగర్ గ్రామాలకు చెందిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇస్తే, వాటిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రైతులు ఫారెస్ట్ అధికారులను గట్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పట్టాలు పొందిన రైతులు వెనక్కి తగ్గకుండా పోరాడాలని, వారికి మద్దతుగా తాము ఉంటామన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని బీఆర్‌ఎస్‌కు భయం పట్టుకుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, నాయకులు లక్ష్మారెడ్డి, బాబు, రాజునాయక్, రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లాగౌడ్, హైమద్, నవీన్‌నాయక్, రాములు, భూత శ్రీనివాస్, రాకేశ్‌గౌడ్, తిరుపతి యాదవ్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించాలని జిల్లా స్వచ్ఛంద సంస్థ సమాఖ్య, సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి ఆధ్వర్యంలో బియ్యంకార్ శ్రీనివాస్, ఆడెపు రవిందర్, విష్ణు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వినతిపత్రం అందజేశారు. జూలైలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ ఎజెండాలో కౌన్సిల్ ఆమోదం తెలపాలన్నారు.

యోగశాల ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల పట్టణంలోని ఇందిరాపార్క్‌లో యోగశాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం పలువురు యోగా సాధకులు వినతిపత్రం అందజేశారు. ఆరేళ్ల నుంచి పార్క్‌లో యోగా సాధన చేసున్నామని, వర్షాకాలం ఇబ్బంది అవుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరిపురం కృష్ణ, శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, బిల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్గీకరణ ఉద్యమానికి సిద్ధం కావాలి



మాట్లాడుతున్న నాయకులు గుండా థామోస్

కోనరావుపేట: ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమానికి మాదిగలు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుండా థామోస్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ త్వరలో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి 40 లక్షల మాదిగ, మాదిగ ఉపకులాల సభ్యులు హాజరవుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


ట్రిపుల్‌ఐటీ విద్యార్థినికి సన్మానం




శృతికి పుస్తకాలు అందిస్తున్న సభ్యులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేటకు చెందిన గవ్వలపల్లి శృతి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించగా శుక్రవారం సింగారం హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆమె ఉన్నత చదువుల కోసం పాఠ్యపుస్తకాలు అందిస్తూ, అడ్మిషన్ ఫీజుకు సైతం సహకరిస్తామని ప్రకటించారు. సొసైటీ అధ్యక్షులు నాగరాజు, సభ్యులు సురేశ్, నవీన్, శ్రీశైలం, స్వామి పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శనలు



ముస్తాబాద్‌లో బోనాలతో..



చందుర్తిలో నినదాలు చేస్తున్న కార్మికులు

తమ సమస్యలు పరిష్కరించాలంటూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం వివిధ రీతుల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. ముస్తాబాద్‌లో గ్రామ దేవతలకు ప్రత్యేక బోనాలు తీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇల్లంతకుంటలో భిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు. వీర్నపల్లిలో ఎంపీపీ మాలోత్ భూల, జెడ్పీటీసీ గుగులోత్ కళావతి, సెస్ డైరెక్టర్ మల్లేశంకు వినతిపత్రాలు ఇచ్చారు. ఎల్లారెడ్డిపేటలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, చందుర్తిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి/చందుర్తి

సమాచారం

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇల్లంతకుంట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మీర్జా తెలిపారు. సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

హైకోర్టు జడ్జికి సన్మానం



సన్మానిస్తున్న వేములవాడ న్యాయవాదులు

వేములవాడ: హైకోర్టు జడ్జి పి.నవీన్‌రావు రిటైర్మెంట్ సందర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్ ఆధ్వర్యంలో హైకోర్టు బార్ అసోసియేషన్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించి, రాజన్న ప్రసాదాలను అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు పొత్తూరి అనిల్‌కుమార్, వేముల సుధాకర్‌రెడ్డి, పర్లపెల్లి అంజయ్య, అవధూత రజనీకాంత్, గుజ్జ మనోహర్, నగుబోతు విష్ణు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

వేములవాడరూరల్: పేదలకు మెరుగైన వైద్యం అందించి వైద్య సిబ్బంది మన్ననలు పొందాలని పీహెచ్‌సీ చైర్మన్, వేములవాడ రూరల్ ఎంపీపీ బండ మల్లేశంయాదవ్ అన్నారు. హన్మాజీపేట గ్రామానికి తరలించిన పీహెచ్‌సీని శుక్రవారం సందర్శించి సౌకర్యాలు, సిబ్బందిపై ఆరా తీశారు. ఆయనతో పాటు ఎంపీటీసీ చెన్నాడి శ్యామల, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్, డా.దివ్యశ్రీ, డా.భూపాల్, ఏఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్లు ఉన్నారు.

పీహెచ్‌సీ కోసం స్థలం కేటాయింపు



పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్

వీర్నపల్లి: మండల కేంద్రంలో పీహెచ్‌సీ కోసం తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్ రెండెకరాల స్థలానికి సంబంధించిన పత్రాలు డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అటవీ కార్యాలయం ఏరియాలో పీహెచ్‌సీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రవీణ్ కుమార్, ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాస్, ఆర్ఐ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

మాలలను విస్మరిస్తున్న ప్రభుత్వం



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

సిరిసిల్లఅర్బన్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాలలను విస్మరించిందని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు రొడ్డ రామచంద్రం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని రగుడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.మాలలకు, మాలల ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కోనరావుపేట: మండలంలోని బావుసాయిపేటకు చెందిన జగన్‌కు రూ.28 వేలు, జె.దయాకర్‌కు రూ.7 వేలు. వి.రామలక్ష్మికి రూ.10 వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ కెంద గంగాధర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య అందజేశారు.

ఇల్లంతకుంట: మండలంలోని పెద్దలింగాపూర్‌కు చెందిన అశోక్‌కుమార్ రూ.60 వేలు, పద్మ రూ.28 వేలు, మల్లయ్య రూ.25 వేలు, భూమయ్య రూ.20 వేలు, సత్యనారాయణ రూ.19 వేలు, ఎల్లయ్య రూ.16 వేలు, వెంకటేశ్వర్లు రూ.16 వేలు, శ్రీనివాస్ రూ.12 వేలు, లక్ష్మి రూ.12 వేలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం సర్పంచ్ జితేందర్ బాధితులకు అందజేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లిలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ పాశం సరోజన పంపిణీ చేశారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



తంగళ్లపల్లి: సారంపల్లిలో..



సిరిసిల్లఅర్బన్: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సిరిసిల్లఅర్బన్/తంగళ్లపల్లి/ముస్తాబాద్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. తంగళ్లపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో శుక్రవారం టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని కాంగ్రెస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేయగా, సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూరులో శుక్రవారం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అలాగే ముస్తాబాద్ మండలం కొండాపూర్‌లో గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు విషయంలో రేవంత్ రెడ్డి మాట్లాడిన వాక్యలను వక్రీకరించారని ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ పథకాన్ని మొదట వర్తింప చేసింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని మరచిపోవద్దన్నారు. అనంతరం సీఎం చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ మంగ కిరణ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి దళితబంధు ఇవ్వాలి



విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బోయినపల్లి: అర్హులైన ప్రతీ ఒక్కరికి రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు పథకం వర్తింపజేయాలని బీజేపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జనగం లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లు, అలాగే డప్పు కొట్టే వారికి, చెప్పులు కుట్టే వారికి రూ.5 వేల పింఛన్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బెటాలియన్ సిబ్బందికి వైద్య పరీక్షలు

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్ సిబ్బందికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు అందజేశారు.

సీపీఆర్‌పై అవగాహన

వీర్నపల్లి: స్థానిక పీహెచ్‌సీ వద్ద ఎస్సై నవత ఆధ్వర్యంలో సీపీఆర్‌పై ఎంఎల్‌హెచ్‌పి మమత శుక్రవారం అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, ఏఎన్‌ఎంలు సుజాత, కీర్తి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

దీక్షకు కాంగ్రెస్ సంఘీభావం

గంభీరావుపేట: మండల కేంద్రంలో దోసలగూడెంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ప్రారంభించడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సంఘ సభ్యులు చేపట్టిన నిరాహార దీక్షలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు చీటి ఉమేష్‌రావు సంఘీభావం తెలిపారు.